వైభవంగా శ్రీవారికి చక్రస్నానం

ముగిసిన టీటీడీ బ్రహ్మోత్సవాలు

స్వామివారికి పుష్పయాగం నిర్వహిస్తున్న పూజారులు

హిమాయత్‌నగర్, జూన్ 17: కలియుగ దైవం వెంకటేశ్వరుడి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ వద్ద గల టీటీడీ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పల్లకి ఉత్సవంతో పాటు మహా పూర్ణా హుతి, చక్రస్నా నం, పుష్పయాగం, ధజ్వారోహనం కార్యక్రమాలు జరిగాయి. ఈనెల 12న ప్రారంభమైన బ్రహోత్సవాలు ప్రత్యేక పూజలతో ముగిశాయి. కార్యక్రమంలో టీటీడీ ఉపకార్యనిర్వహణ అధికారి ఎం.రమేశ్‌బాబు, దాత వైటీవీ త్రినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిత్రకళా ప్రదర్శన

తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ, పికాసో దిస్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఎండ్ లవ్ పేరుతో సోమవారం రవీంద్రభారతిలోని ప్రాంగణంలో చిత్రకళా ప్రదర్శన విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, హైదరాబాద్ హార్ట్ సొసైటీ ప్రెసిడెంట్ రమణారెడ్డి విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం పెయింటింగ్ ఫ్యాకల్టీ మహేశ్, పికాసో సంస్థ అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

నిర్వహణ లోపం.. నిరుపయోగం

- దుర్గంధ భరితంగా మూత్రశాలలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- 'మన బస్తీ.. మన బడి' టాయిలెట్ల సమస్య పై పట్టించుకోని అధికారులు

జూబ్లీహిల్స్, జూన్ 17: యూసుఫ్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని టాయిలెట్లలో కాలుమోపలేని దుస్థితి నెలకొంది. వందలాది మంది విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్లు నిర్వహణలేక దుర్గంధభరితంగా మారాయి. దీంతో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఖైరతాబాద్-2 మండలంలో వందలాది మంది విద్యార్థులకు నెలవైన ఈ పాఠశాలలో టాయిలెట్లు ఉన్నా.. ఉపయోగించడానికి వీలులేకుండా మారాయి. ఒకవైపు వర్షాకాలం కావడంతో అపరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు అనారోగ్యాలకు గురికావలసి వస్తోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా గతేడాది ఈ పాఠశాలలో 'మన బస్తీ.. మన బడి' కార్యక్రమంలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రోజురోజుకూ టాయిలెట్ల సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఇకనైనా విద్యాశాఖ అధికారులు యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో దుర్గంధభరితంగా మారిన టాయిలెట్ల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాలలో నిరుపయోగంగా మారిన మూత్రశాలలు

నిరుపయోగంగా మారిన సింకులు

అస్తవ్యస్తంగా మారిన మరుగుదొడ్లు

అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు

అమృతవల్లికి అంతర్జాతీయ అవార్డు

మన సంస్కృతి సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలలో అమృతవల్లి వరుసగా ఆరుసార్లు విజేతగా నిలవడంతో పాటు పదో తరగతిలో తెలుగు సబ్జెక్టులో 99 మార్కులు సాధించినందుకు అంతర్జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు సంస్థ ప్రతినిధులు రామచంద్ర, పవన్ తెలిపారు. మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ సోమవారం మలేషియా కౌలాలంపూర్‌లో జరిగిన పురస్కారాల ప్రదానోత్సవంలో అంతర్జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించింది. ఈ సందర్భంగా అమృతవల్లిని మలేషియా యూనిటీ డిప్యూటీ మినిస్టర్ సరస్వతి కందస్వామి ప్రశంసించారు.

- తెలుగు యూనివర్సిటీ

ఎయిర్‌పోర్టు గోయల్ డ్రైవర్లను పర్మినెంట్ చేయాలి

శంషాబాద్ రూరల్, జూన్ 17: ఎయిర్‌పోర్టులోని గోయల్ సంస్థలో పని చేసే డ్రైవర్లను పర్మినెంట్ చేయాలని జీఎంఆర్ ఎయిర్‌పోర్టు డ్రైవర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2008 నుంచి గోయల్ సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లను 8 ఏండ్లలో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగంలోకి తీసుకున్నారని తెలిపారు. సంస్థ 16 ఏండ్లు దాటినా ఇప్పటికీ పర్మినెంట్ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం డ్రైవర్లను పర్మినెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎయిర్‌పోర్టులో డ్రైవర్లుగా పనిచేస్తున్న తాము సంస్థ ప్రతినిధులను వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లితే సెక్యూరిటీ ప్రతినిధి వినతిపత్రం తీసుకున్నట్లు తెలిపారు. తమకు న్యాయం చేసే వరకు ఊరుకునేదిలేదని హెచ్చరించారు. త్వరలో కార్యచరణ ప్రకటించి, గోయల్ సంస్థ తమను పర్మినెంట్ చేసే వరకు ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి రాజకీయ శిక్షణ తరగతులు

హిమాయత్‌నగర్, జూన్ 17: నేటి నుంచి 20వ తేదీ వరకు యాదగిరిగుట్టలోని లక్ష్మి నరసింహ స్వామి ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ తెలిపారు. తరతరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడీ, పీడన కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, ప్రొఫెసర్ ఖాసీం తదితరులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. దళితులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు

కింగ్‌కోఠిలో చెత్త తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న రవికిరణ్, హేమలత

హిమాయత్‌నగర్, జూన్ 17: బక్రీద్ పండుగ నేపథ్యంలో హిమాయత్‌నగర్ డివిజన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను సోమవారం పారిశుధ్య కార్మికులు తొలగించారు. జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, అంబర్‌పేట సర్కిల్-16 ఏఎంహెచ్‌వో హేమలత పర్యవేక్షణలో కింగ్‌కోఠి, రాంకోఠి, షేర్‌ఘాట్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో యుద్ధ ప్రాతిపదికన తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ తిరుపతి నాయక్, ఎస్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సహాయక చర్యలు

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పనులు పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు

జూబ్లీహిల్స్, జూన్ 17: యూసుఫ్‌గూడలో సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. జీహెచ్‌ఎంసీ అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. కాల్వలు, డ్రైన్లలోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా మ్యాన్‌హోల్స్ వద్ద మాన్‌సూన్ బృందాలు పనులు చేపట్టారు. ఈఈ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, అధికారులతో కలిసి సహాయక పనులు పర్యవేక్షించారు.

ఎల్వోసీ అందజేత

టోలిచౌకి అజీజ్‌బాగ్‌కు చెందిన సాదత్ జమాని అనారోగ్యం కారణంగా నిలోఫర్‌లో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకొన్నాడు. మంజూరైన రూ.1.50 లక్షల ఎల్వోసీని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ సోమవారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందించారు.

- మెహిదీపట్నం

అంకితభావంతో.. సేవలందించాలి

వైద్యసిబ్బంది అంకితభావంతో సేవలందించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ సలహాదారులు సైదమ్మ అన్నారు. సోమవారం కింగ్‌కోఠి జిల్లా దవాఖాన ఆవరణలో యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆమె యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నారాయణ, రాజేందర్, నర్సింగ్ ఆఫీసర్ బ్రాంచ్ అధ్యక్షురాలు ఎం. సుజాత, కోశాధికారి జి. సునీత, ఉపాధ్యక్షురాలు వై. శోభారాణి, సలహాదారులు జయలీల పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

చెత్త వేస్తే జరిమానా

అంబర్‌పేట, జూన్ 17: నల్లకుంట డివిజన్ రైల్వేబ్రిడ్జి వద్ద ఎవరైనా చెత్త వేస్తే జరిమానా తప్పదని కార్పొరేటర్ వై.అమృత హెచ్చరించారు. డంపింగ్ పాయింట్‌గా మారిన ఆ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకున్నారు. సోమవారం ఆమె డివిజన్ నాయకులు కె.జె.బాబు, ఎం.బి. కిశోర్‌లతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఇటీవల ఇక్కడ చెత్త వేయొద్దని ఏర్పాటు చేసిన బ్యానర్‌ను ఎవరో తొలగించారు. దీంతో శాశ్వతంగా బోర్డును ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ చెత్త వేస్తే జరిమానా తప్పదని గోడకే బోర్డును ఏర్పాటు చేయిస్తున్నారు. అందుకు పెయింటర్‌ను పిలిపించి చూపించారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ సంబురాలు

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు

రహ్మత్‌నగర్‌లోని ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అజారుద్దీన్, ముస్లిం సోదరులు

మణికొండ, జూన్ 17: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలో ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుప్పాలగూడలోని మహ్మదీయ మసీదు, నార్సింగిలోని జామా మసీదుల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి సౌభ్రాతృత్వం ఎల్లప్పుడూ నెలకొల్పాలని భగవంతుడు ఆశీర్వాదాలు అందించాలంటూ ప్రార్థనలు చేసినట్లు ముస్లిం పెద్దలు వెల్లడించారు. మణికొండ మున్సిపాలిటీ మైనార్టీ విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు బషీరుద్దీన్ ఆధ్వర్యంలో పేదలకు పండ్లు, ఆహార పదార్థాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ వేడుకల్లో మైనార్టీ నాయకులు పాషా, ముస్తాక్, నజీర్, రహీం, మక్బూల్, తౌఫిక్, జావేద్, రఫీక్ పాల్గొన్నారు.

వ్యవసాయ యూనివర్సిటీలో..

వ్యవసాయ యూనివర్సిటీ: బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. రాజేంద్రనగర్ పరిధిలోని శాస్త్రీపురం, సులేమాన్‌నగర్‌లో ముస్లిం పెద్దల సమక్షంలో నాయకులు ముఖ్రంఖాన్, షేక్‌నయిముద్దీన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు.

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో..

బండ్లగూడ: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మసీదుల వద్ద పెద్ద ఎత్తున ప్రార్థనలు చేసి ఒకరికొకరు అలాయ్‌బలాయ్ తీసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజేంద్రనగర్, శివరాంపల్లి, బుద్వేల్, దర్గాఖలీజ్‌ఖాన్, బండ్లగూడ, పిరంచెరువు ప్రాంతాల్లో బక్రీద్ పండుగ ఘనంగా నిర్వహించారు. బండ్లగూడలో పీ అండ్ టీ కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాపయ్యాయాదవ్ ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్..

జూబ్లీహిల్స్: త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలోని మసీదుల్లో, ఈద్గాల్లో ప్రార్థనలు నిర్వహించారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్‌పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ ప్రార్థనలు నిర్వహించారు. ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్ ఈద్గాలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి అజారుద్దీన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు పరస్పర ఆలింగనాలతో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పీ అండ్ టీ కాలనీలో ముస్లిం సోదరులతో అలయ్‌బలాయ్ తీసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాపయ్యాయాదవ్

పుప్పాలగూడలోని మహ్మదీయ మసీదులో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు బషీరుద్దీన్ తదితరులు

హ్యాపీ హోమ్స్ మసీదు వద్ద ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ ముజమిల్ అహ్మద్

నోట్‌బుక్స్ పంపిణీ

ఫాదర్స్ డే సందర్భంగా రామకృష్ణ మఠంలో యోగానంద రఘుమహారాజు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని దోమలగూడ రామకృష్ణ మఠంలో బాలల సేవా విభాగంలో ఏర్పాటు చేసిన నాన్నపై డ్రాయింగ్, వ్యాస రచన పోటీల్లో రాణించిన విద్యార్థులకు సోమవారం ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షురాలు హిప్నో పద్మా కమలాకర్, డాక్టర్ పి. స్వరూపరాణి, శోభారాణి హాజరై నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. నాన్నను అర్థం చేసుకుంటే అంత మంచి స్నేహితుడు ఎవరూ ఉండరన్నారు. కార్యక్రమంలో హారతి, బి. సరోజిని రామారావు, జి. కృష్ణవేణి పాల్గొన్నారు.

- కవాడిగూడ

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

చిక్కడపల్లి: రుద్రమదేవి షోటోకాన్ కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుకలు సోమవారం గాంధీనగర్‌లో జరిగాయి. బీజేపీ కన్వీనర్ వినయ్‌కుమార్ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం విజేతలను అభినందించారు.

IN THE COURT OF HON'BLE MOTER VEHICLE ACCIDENT - CUM PRL. DISTRICT JUDGE: MEDCHAL - MALKAJGIRI DISTRICTAT :: KUSHAIGUDA
I.A. No. 356 OF 2023
IN
M.V.O.P. No. 1 OF 2018
Between:-
G. Naveen Kumar
...Petitioner / Petitioner
AND
Tegulla Venkatesh Goud and others
...Respondents / Respondents
To
1.Tegulla Venkatesh Goud, S/o T.Mallaiah goud, aged about: major, Occ: business, R/o Veerabhadra Swamy toors & travels, H.No.2-89, Bandlaguda jagir, Rajendernagar Hyderabad R-R district 500030.
2. Syed Sameer S/o Syed Abdullah aged about: 23 years, occ: driver, R/o Veerabhadra Swamy toors & travels, H.No.2-89, Bandlaguda jagir, Rajendernagar Hyderabad R-R district 500030
...Respondents / Respondents No 1 & 2
Please take notice that the Petitioner have filed the above M.V.O.P to Claim Petition for Compensation. In the **I.A. No. 356 OF 2023 in M.V.O.P. No.1 OF 2018.** Filed by the Petitioner / Petitioner for Restoration of **M.V.O.P. No.1 OF 2018.** And same is posted on **24-06-2024**, if any person / s having any objection / claims kindly appear either in person or through an Advocate in the above said court at **10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided accordingly.
// By Order of Court//
Sd/- G. NAVEEN KUMAR
P. MAHESHWAR REDDY
ADVOCATES
H.No.42-593/3, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040 Cell: 9492027070